Regd. No. H. 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 9-1-70

ఫిల్టరు పాయింట్లు
బోరువెల్సు
మైపులకు ప్లాస్లు, మైపుడిల్లింగు మైపు
తెప్పుగోయుట వగైరా పర్కుషాపు
పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా ఎదురుగా)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోన్: 459.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 2

9-1-70 తేది
శుక్రవారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Killers Carnival
కిల్లర్స్ కార్నివాల్
స్టువర్టు గ్రేంజర్, లెక్స్ బార్కర్
నటించిన గొప్పగూఢచారి కలర్ చిత్రం

## బ్రహ్మానందరెడ్డితో తనకు విరోధంలేదన్నారు సంజీవరెడ్డి

# దీని భావమేమి?

## బ్రహ్మానందరెడ్డి ఒకనాడు ఇండికేట్‌కు తిలోదకాలివ్వవచ్చునని భావిస్తున్నాడా?

నీలం సంజీవరెడ్డిగారిలో కొత్తగావచ్చిన మార్పు, రాష్ట్రంలోని సిండికేట్ కాంగ్రెస్ వాదుల్లో నూతనోత్సాహాన్ని కలిగించింది. శనివారంరోజున ఢిల్లీలో జరిగిన సిండికేట్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్‌సంస్థ నిర్మాణం కోసం నిర్విరామంగా కృషిచేస్తానని, కేంద్రంలో స్పీకర్ పదవి కారణంగా కోల్పోయిన సంబంధ బాంధవ్యాలను మళ్ళీ పెంపొందించి శ్రీమతి ఇందిరా గాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రకటించారు.

సంజీవరెడ్డిగారీ విధంగా నడుంబిగించడానికి కారణం లేకపోలేదు. సంజీవరెడ్డిగారే కనుక రంగంలోకి దిగినట్టయితే అధికార కాంగ్రెస్‌ను చీల్చడం, వ్యతిరేక కాంగ్రెస్ సంస్థను బలిష్టంగా నిర్మించడం ఏమాత్రం కష్టంకాదని, అతే సంజీవరెడ్డిగారిలో ఔదాసీన్యం కనిపిస్తున్నదని, తనను కలవడానికి వచ్చిన తన మాజీ అనుచరులనుకూడా ఆయన గట్టిగా సిండికేట్‌వైపు వచ్చివేయమని చెప్పలేదని, ఎ. సి. కొండయ్య ప్రభృతులు నిజలింగప్ప, కామరాజ్ గార్లకు విన్నవించారు. కామరాజ్ గారికికూడా ఇలాంటి భావమే వుండట. "నీ కోసం కాదా మేము తగాయిదా కొని తెచ్చుకున్నది, రంగంలోదిగుతావాలేదా" అని ఆయన సంజీవరెడ్డిగారిని గట్టిగా మందలించారట. సంజీవరెడ్డిగారు క్రితం సారి రాష్ట్రానికి వచ్చినప్పుడు గట్టిగా పట్టుబట్టినట్టయితే అహ్మదాబాదు సభలకు ఇంకా హెచ్చుసంఖ్యలో కాంగ్రెస్ ప్రతినిధులు కార్యకర్తలు హాజరయేవారని రాష్ట్ర నాయకులుకూడా భావించారు. మొత్తంమీద రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ గూర్చి హెచ్చుకాలం వినియోగించడానికి తన పూర్వ సహాదరులను మిత్రులను, అనుచర వర్గాన్ని మళ్ళీ కలుపుకొని రావడానికి దృఢమైన ప్రయత్నం చేస్తానని సంజీవరెడ్డిగారు ప్రకటించారు. ఆయన, అహ్మదాబాదులో సవతారగా ప్రఖ్యాతిగాంచిన శ్రీమతి తారకేశ్వరీ సిన్హా కల్సి రాష్ట్రంలో పర్యటించనున్నారు.

కృష్ణ, గుంటూరు, పశ్చిమగోదావరి, నెల్లూరు, ఒంగోలు, అనంతపురం, కడప, చిత్తూరుజిల్లాల్లో సిండికేటుకు గట్టి స్థావరాలు లభిస్తాయని, ఇందుకుతగిన వాతావరణం నిర్మించిందని, స్థానిక సిండికేట్ వర్గాలు భావిస్తున్నాయి. వి. బి. రాజు మొదలైనవారి ప్రయత్నం ఫలితంగా, తెలంగాణా కాంగ్రెస్‌వాదులకు యింకా ఇందిరమ్మమీద విశ్వాసంపోలేదు. ఏమైనా ఫిబ్రవరితరువాత వీరిలో అధికభాగం, సిండికేట్‌లో చేరిపోవచ్చును. అప్పుడు వరంగలు, హైదరాబాదు, నిజామాబాద్, కొంతవరకు ఖమ్మం, కరీమ్‌నగర్, మెదక్ జిల్లా కాంగ్రెస్ సంఘాలు ప్లేటు ఫిరాయించవచ్చు.

**మా హైదరాబాదు విలేఖరి**

ఇప్పటివరకైతే శాసనసభలో 20 దాకా సభ్యులు సిండికేట్‌లో చేరారు. బడ్జెటు సమావేశం ప్రారంభానికిపూర్వం ఈసంఖ్య 50 వరకు పోతుందని, ప్రధాన ప్రతిపక్షంగా సిండికేట్ కాంగ్రెస్ వుంటుందని ఆశిస్తున్నారు

అతే సంజీవరెడ్డిగారు తమ ఢిల్లీ ప్రసంగంలో తనకు శ్రీ బ్రహ్మానందరెడ్డితో విరోధమేమీలేదని, ఆయనపట్ల వ్యతిరేకతతోకాక ఇందిరాగాంధిగారి నియంతృత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ సంస్థను ఆంధ్రలో నిర్మిస్తానని సంజీవరెడ్డిగారు చెప్పారు. దీనిభావమేమి తిరుమలేశ? అని ఇక్కడ ఊహాగానం జరుగుతున్నది.

తగిన సమయంవస్తే బ్రహ్మానందరెడ్డిగారే ఇందిరాగాంధి కాంగ్రెసుకు తిలోదకాలు యివ్వవచ్చునని సంజీవరెడ్డిగారు నమ్ముతున్నారనడానికి ఇది తార్కాణంగా యిక్కడి రాజకీయవర్గాలభిప్రాయం. ఇందుకు వారు చెబుతున్న కారణమిది! బ్రహ్మానందరెడ్డిగారు ఇందిరాగాంధీకిగాక దేశీయ వ్యవహారాలమంత్రి వై. బి. చవానుకు సన్నిహితులని, ఇందిరా కాంగ్రెస్‌లో చవాన్–బ్రహ్మానందరెడ్డి – మోహన్‌లాల్ సుఖాడియాగార్ల మిత్ర సిండికేట్ అవతరించిందని, ఏనాడైనా ఇందిరాగాంధీతో వీరికి పడకపోయినట్లయితే, వీరంతా తిరుగుబాటు చేయవచ్చునని చెబుతున్నారు.

చవాన్‌గారు ఇదివరకే ప్రధానమంత్రి పదవికోరకై అర్రులు చాచడం, సిండికేట్ నాయకులతో వీరి మిల్లాఖత్ అందరికీ తెలిసినదే. కాగా చవాన్‌పై ప్రధాన మంత్రికి ఏమంత నమ్మకంలేదు. అట్లాగే చవాన్‌కు సన్నిహితుడైన బ్రహ్మానంద రెడ్డి పైనకూడా ఆమెకు విశ్వాసం లేదట.

—కొరవ 12 వ పేజీలో

నెల్లూరు పౌరులకు సంక్రాంతి కానుక
13-1-70 తేది మంగళవారం నుండి
శ్రీ వినాయక సినిమాలో
భారతప్రభుత్వ ఫిలిమ్సు డివిజనువారి తెలుగుచిత్రం



మహాత్మ గాంధి
జీవిత చరిత్ర
(1869 నుండి 1948 వరకు)
ప్రదర్శింపబడును
రోజూ ఉదయం 9 గంటలకు ఒక్కఆట మాత్రమే
నటరత్న పద్మశ్రీ రామారావు — సావిత్రి నటించిన
"మాతృదేవత" మామూలుఆటలు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
మీ అభిమాన
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము
ట్రంకురోడ్డు (ఫోన్ : 990) నెల్లూరు.
మీ అభిరుచులకు, క్రొత్త డిజైనులకు
విల్లప్పుడు ఆహ్వానితులు.
నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.
మీ సహృదయ సహకారముతో
అనుమతి పొందిన
మీ అభిమాన
తొండెపు బ్రదర్స్.
ప్రతి ఆదివారం అంగడివున్నది.

ఆంధ్ర రైతుడిపో
ప్రొప్రయిటరు:— కె. వి. నరసారెడ్డి.
మిట్టపాళెం — హాస్పిటల్ రోడ్డు,
గూడూరు
మా వద్ద నేషనల్ సీడ్సు కార్పొరేషనువారిచే సర్టిఫైచేయబడి నిర్ణయింపబడిన ధరలమేరకు అధిక దిగుబడినిచ్చు I R 8-68, జయ—పద్మ వరివిత్తనములు, C S H-1 జొన్న – స్వర్ణజొన్న H. B. 3 & 4 సజ్జ - పలురకముల కూరగాయల విత్తనములు దొరకును. మరియు సస్యరక్షణకు అనేక రకములైన మందులు, స్ప్రేయర్లు – స్ప్రేయరు విడిభాగములున్ను దొరకును.

# ** కూనిరాగాలు **

(5 వ పేజీ తరువాయి)

'యూ-ఫోమ్' ఫ్యాక్టరీలో వున్నతోద్యోగిగా వుంటూ ఇప్పుడు స్వంత ఇండస్ట్రీ ప్రారంభించేందుకు వుద్యుక్తు-య్యారు. మహబూబ్‌నగర్‌లో జై ఇండస్ట్రీస్ పేర దాదాపు 2-3 కోట్లరూపాయల పెట్టుబడితో పాలీ-యురిథీన్ ఫోమ్ ఫ్యాక్టరీ స్థాపన చేయబోతున్నారు. లైసెన్సు గియిసెన్సుల దశకూడా పూర్తయి అందుకు కావల్సిన యంత్రాలు కొనుగోలు చేసేందుకు శ్రీ వెంకటరమణారెడ్డి ఇప్పుడు విదేశీ పర్యటనలో వున్నారు. ఇది పెద్ద పరిశ్రమగానే వుండబోతుంది.

ఇకపోతే నెల్లూర్లో దర్గామిట్ట ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రక్కన దాదాపు కోటి రూపాయల పెట్టుబడితో జరిగిన 'డ్రయ్ బ్యాటరీ సెల్స్' ఫ్యాక్టరీ వాకిలి రూఢిగా రాబోతున్నదనే అంటున్నారు.

. . .

అస్సాం, దులైజాన్‌లో 'ఆయిల్ ఇండియా' (ఇండియన్ ఆయిల్ కాదు) లో సీనియర్ ఫైనాన్స్ ఎక్జిక్యూటివ్‌గా పెద్ద వుద్యోగంలోవున్న నెల్లూరీయుడు చక్కెరాల శ్రీవాసులుగారు మొన్న నెల్లూరొచ్చినపుడు 'పాతపు రూపు' గా జమీన్‌రైతు కొచ్చారు. నెల్లూరు రోడ్ల అధోగతిగూర్చి ఆడిపోసుకుంటూ- మీరు ఈ రోడ్లగూర్చి పత్రికలో వ్రాసినప్పటికీ చాలవేటటూ రోవలకు ప్రవేశించాడు- పాపం చాలా కాలం తర్వాత నెల్లూరు వచ్చినట్లున్నారు! ఆ మాటకొస్తే ఆంధ్రలో ఏ నగరం బాగుందని చెప్పగలం? అనికూడా అన్నామనుకోండి.

ఆంధ్రులం అంత ఆగం చేసినా స్టీం ప్లాంటు తెచ్చుకోలేక, కనీసం తెల్పుకోలేక పోయాం. కానీ అస్సామీయులు ఆయిల్ రిఫైనరీ వచ్చినదాకా ఆగం మానలేదుగదా - అన్నారు.

గౌహతి విశ్వవిద్యాలయంలో పాలిటిక్స్ ప్రొఫెసరుగా వుంటున్న నెల్లూరీయుడు శ్రీ వర్ధమూడి వెంకటరావుగార్ని గూర్చి వారొక 'లెజెండ్'మాదిరిగా చెప్పారు. అస్సాం ప్రముఖులుగా పరిగణనలో వున్న వ్యక్తిగా ఆయన్ను పేర్కొన్నారు. వెయ్యి రూపాయలకుపై జీతంలో వున్నా తన స్వంతానికి కేవలం రెండొందలు వుంచుకొని మిగతా దంతాకూడా చాలావాటికి దానధర్మాలు చేస్తూ చాలావరకు ఆ విశ్వవిద్యాలయానికే విరాళంగా ఇస్తూ వస్తున్న వ్యక్తిగా పరిచయం చేశారు. ఆయన్నుగూర్చిన కథలు ఎప్పుడైనా ప్రత్యేకంగా చెప్పుకొందాం.

. . .

శ్రీశ్రీ 'వారంవారం' లో ఈ క్రింది వాక్యాలు జ్ఞాపకానికి వచ్చాయి- మొన్నటి నెల్లూరు మున్సిపల్ సమావేశం చూచిన తర్వాత. ఆ వాక్యాలేమిటంటారా?

"సమావేశం- అంటేఏమిటో చక్కగా నిర్వచించాడొక ప్రబుద్ధుడు. సమావేశం అనగా, వ్యక్తిగతంగా ఏ పనీ చేతగాని కొంతమంది మనుష్యులుకూడి సమష్టిగా కాము ఏపనీ సాధించలేమనే నిర్ణయానికి రావడంకోసం జరిపేసభ అన్నాడు"- ఇవీ ఆ వాక్యాలు.

ఆరోజు మున్సిపల్ సమావేశం సాయంత్రం 4 గంటలనుండి రాత్రి 9 గంటలదాకా జరిగినా కడకు ఏమితేలిందో నామటుకు నేను నిర్ణయించుకోలేక పోయాను. ప్రతిపక్ష సభ్యులు గయ్‌మంటూ విజృంభించారు. పాలకవర్గసభ్యులు 'సై' అన్నారు. [illegible] నువ్వెంత అంటే నువ్వెంతనికూడా అనుకున్నారు. ఒక్క జుర్రిపెట్టుకొని కొట్టుకోవడంమినహా మిగతాఅంతా జరిగింది. ఇంతకూ జరిగిన గొడవ-వర్ణన [illegible].

సంతపేటలో వున్న పాతకాలపు మున్సిపల్ గడియారం గూర్చి రాయప్పగారు దాదాపు సంవత్సరంక్రితం-ఆ గడియారం చెడిపోయిందని దాన్ని తీసేయమని అడిగితే - రిపేర్ చేయిస్తాము చైర్మెన్ సమాధానం ఇచ్చారు. చాలాకాలమైనా అది రిపేర్ కానూలేదు, తీసేయబడనూ లేదు. ఇప్పుడు మళ్లీ ప్రశ్నవస్తే వారం రోజులక్రితం (అంటే ఆప్రశ్న చేరింది చూసుకొని) ఆ గడియారం తీసేశాం అన్నారు. ఒక కౌన్సిలర్ కృషిఫలితంగా వాళ్ల పాత గడియారమైనా తీసివేయబడ్డందుకు మనం సంతోషించాల్సిందేగదా! అట్లనే సంతపేట మున్సిపల్ బంకుకూడా! మన మున్సిపాల్టీలో పరిపాలన ఎంత సుద్దంగా జరుగుతున్నదో చెప్పేందుకు ఇవి మచ్చుతునకలు!

. . .

ఇటీవల తిరుపతిలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయోత్సవాలలో నెల్లూరు పురాతన ప్రొగ్రెసివ్ యూనియన్ లైబ్రేరియన్ శ్రీ ఎం. వి. సుబ్బారావుగారు దుశ్శాలువాతో సన్మానింపబడ్డారు. మన వున్న కొద్దిపాటి పాత గ్రంథాలయాల్లో మనదికూడా చేర్చినందుకు గర్వకారణమే కదా!

---

## హైదరాబాదులేఖ

(మొదటిపేజీ తరువాయి)

అంతేగాక ఏ పరిస్థితిలోనైనా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో వత్తిడి హెచ్చినట్లయితే, ఇందిరా కాంగ్రెస్‌తో అంటిపెట్టుకొని వుండ వలసిన బాధ్యత బ్రహ్మానందరెడ్డి గారికేముంది?

★ ★ ★

తెలంగాణా ప్రజాసమితి ఈ వారాంతాన సికిందరాబాదులో మహాసభ జరుపుకోబోతున్నది. కాని ఈనాడు ప్రజా సమితి నాయకులలోనున్నన్ని విభేదాలు పరస్పర అనుమానాలు ఇదివరకెన్నడూ లేవు. ప్రజల్లో యువకుల్లో పూర్వమున్న వుత్సాహం ఈనాడు కనిపించడంలేదు. కనీసం ఈ మహాసభలు, సభ్యత్వం చేర్పించడాలు మొదలైన హడావుడైనా కాస్త కర్తలకు అనుచర వర్గానికి సంకల్పించి, వారిలో నిరుత్సాహం ఇంకా ప్రబలకుండా చూడాలని నాయకుల సంకల్పంగా కనిపిస్తున్నది.

---

## పంచాంగం

### సంక్రమణ ప్రవేశ కాలమానం

14-1-70 తేది ఉదయం 8-55 గం రవి మకరప్రవేశ సమయ ఫలితం- కుంభ రాశి క్రూరము, రేవతి దేవగణము, దైవత్యము, సౌమ్యవాసరం, విజ్ఞానము, మందహోర. ఇట్లు క్రూర సౌమ్య సమాసము జనందున అపేక్షయందు హోర క్రూర ప్రకోపమౌతున్నను క్షేమ్య సమమునకు మంచి పదవకాశముకూడా యున్నది. ధన, ధాన్య, వస్త్ర, రస, సీరస లోహాదులు పుష్కలముగా లభించు కారణము యున్నది. అతి ధరలు ప్రశాంతం. ప్రజాసంఘాలు, పాలకవర్గములు విరుద్ధములు. వర్యాప్తి అశాంతిహేతువు

### పండుగలు

13-1-70 భోగి 14-1-70 సంక్రాంతి

15-1-70 కనుమ

### జనవరి తిధులు

| | | | | |
|---|---|---|---|---|
| 10 | శని | తదియ | రా | 7-48 గం. |
| 11 | ఆది | చవితి | సా | 5-26 గం. |
| 12 | సోమ | పంచమి | ప | 3-20 గం. |
| 13 | మంగళ | షష్ఠి | ప | 1-38 గం. |
| 14 | బుధ | సప్తమి | ప | 12-11 గం. |
| 15 | గురు | అష్టమి | ప | 11-17 గం. |
| 16 | శుక్ర | నవమి | ఉ | 10-58 గం. |

— నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

---


## నెల్లూరులో మంచి యిల్లు అమ్మబడును

★ ★ ★

నెల్లూరు [illegible]పురము సానకాని చెట్టిగుంటరోడ్డులో నెం 270/3 రు యిల్లు అమ్మబడును. 90 అంకణముల జాగాలో 16 అంకణములు గట్టి కట్టడము - మంచి గార్డెన్ కలదు. యింటిపేరు 'గ్రీన్ హౌస్' కావలయినవారు వివరములకు ఆ యింటిలోనే వుంటున్న స్వంతదారును కనుగొనవచ్చును.



# సంక్రాంతికి

సరిక్రొత్త రకములు తేబడినవి.

దయచేసి రావలసిందిగా

ప్రార్థించుచున్నాము.

# నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్ - నెల్లూరు.

టెలిఫోన్ నెం. : 838. ☞ ఆదివారం అంగడి వుందుతాము.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)